RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి124 పేజీలు 04 శనివారం18అక్టోబర్2025

## నువ్వు గెలవాలి.. అభివృద్ధి జరగాలి

మన సాక్షి గొంతుక డెస్క్ పదేండ్ల పాటు రాష్ట్ర పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. కాంగ్రెస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇవాళ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా షేక్ పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంపీ అసదుద్దీన్ నవీన్ యాదవ్ ను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నువ్వు గెలవాలని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని పోవాలంటూ సూచించారు. నామినేషన్ సందర్భంగా నవీన్ యాదవ్ భారీ ర్యాలీ నిర్వహించారు.



## రిజర్వేషన్లపై కాంగ్రెస్ హైడ్రామా..

మన సాక్షి గొంతుక డెస్క్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. 42 శాతం బీసీ కోటాపై ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు. నిజంగానే బీసీలపై ప్రేమే ఉంటే మొదలు కేబినెట్‌లో అమలు చేసిన చూపించాలని సవాలు విసిరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 10 మంది బీసీ బిడ్డలకు మంత్రులుగా అవకాశం ఇవ్వాలన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేనే లేదన్నారు. జణగణన, కులగణన తర్వాతే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.



## సింగరేణి కార్మికులకు రూ.400కోట్ల దీపావళి బోనస్

మన సాక్షి గొంతుక డెస్క్ సింగరేణికార్మికులకు దీపావళి కానుకగా ?400 కోట్ల బోనస్ ప్రకటిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటన పట్ల రాష్ట్ర ప్రభుత్వం తరపున సంతోషం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రమే అని, బీజేపీ నైజం రాష్ట్ర ప్రజలకే కాదు దేశం మొత్తానికి తెలిసిపోయిందన్నారు



## అధికారంలో ఉన్నా బంద్ కు మద్దతు

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్లకోసం రేపు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించబోయే బంద్‌కు కాంగ్రెస్ పార్టీసంపూర్ణ మద్దతు ఇస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మరోసారి చెప్పారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని అన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి బంద్‌లో పాల్గొంటున్నామని చెప్పారు.





## ఒక్కరోజే 25వేల దరఖాస్తులు

మన సాక్షి గొంతుక డెస్క్ ఒక్కరోజే 25వేల దరఖాస్తులు నమోదైనట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.ఇప్పటి వరకు మొత్తం 45 వేల దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. మద్యం దుకాణాల దరఖాస్తుల సమర్పణ రేపటితో ముగియనున్నది.

## గన్ కల్చర్ తెచ్చిందే బీఆర్ఎస్

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా గన్ కల్చర్ పెరిగిపోతున్నదని మాజీ మంత్రి హరీష్ రావు చేసిన ఆరోపణలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఘాటుగా స్పందించారు.నా తల్లిదండ్రులు సమ్మయ్య, సమ్మక్కలపై ప్రమాణం చేసి చెబుతున్నా




గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఎలాంటి రాద్ధాంతం జరగలేదు. ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపైనే చర్చ జరిగింది. హరీష్ రావు చెప్పిన ఒక్క మాటలో కూడా నిజం లేదు అని సీతక్క స్పష్టం చేశారు.



## కొత్తగా 108 పీజీ మెడికల్ సీట్లు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర వైద్య విద్యారంగానికి మరో శుభవార్త వచ్చేసింది. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని పలు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా పీజీ సీట్లను మంజూరు చేసింది.రాష్ట్రంలోని 29 విభాగాల్లో మొత్తం 108 సీట్లు ఆమోదించబడ్డాయి. ఈ సీట్ల ఆమోదంతో తెలంగాణలో పీజీలో వైద్య విద్య అవకాశాలు మరింత విస్తరించనున్నాయి. రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు ఇది ప్రోత్సాహకర పరిణామంగా అధికారులు భావిస్తున్నారు.



# డిసిసి అధ్యక్ష పదవికి నీలిమ నామినేషన్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 17 హైదరాబాద్ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కోసం సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోట నీలిమ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఏ ఐ సి సి అబ్జర్వర్ సిపి జోషి కి ఆమె తన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తూ ముందుకు పోతున్న తనను డిసిసి పదవికి అర్హురాలిని చేయాలని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా తాను ముందుకు పోతానని ఆమె అన్నారు. సికింద్రాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారా చేయడం ఉత్తమమని ఆమె పేర్కొన్నారు. ప్రజల కోసం ప్రజా శ్రేయస్ కోసం పార్టీ శ్రేయస్ కోసం తాను ముందుకు పోతానని తనను తప్పక ఈ పదవి అలరిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.



## ఓబీసీలకు 42 రిజర్వేషన్ 18న జరిగే బంధు పిలుపుకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రస్ మద్దతు తెలుపుతుంది

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కొరకు బీసీ సంఘాలు ఇచ్చిన అక్టోబర్ 18న జరిగే బందుకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మద్దతు తెలుపుతుంది సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ. కె విశ్వనాథ్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% శాతాన్ని చట్టంగా జీవో 9 ని విడుదల చేసింది. బీసీలకు స్థానిక సంస్థల తో పాటు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 42 శాతం చేయడాన్ని జీర్ణించుకోలేని జాగృతి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు హైకోర్టుకు పోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చెల్లదు అని కొన్ని వారాలు హైకోర్టు స్టే ఇచ్చింది. స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు అక్టోబర్ 18న రాష్ట్ర బందును ప్రకటించాయి.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగాల,రాజకీయంగా 42 శాతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని 18న జరిగే బందుక . మద్దతు తెలుపుతూ రాష్ట్రంలోని రైతులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు రాష్ట్ర బంద్ లో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ విజ్ఞప్తి చేస్తున్నది.విప్లవ అభివందనాలతో కె విశ్వనాథ్ జిల్లా కార్యదర్శిసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ. ఉమ్మడి కరీంనగర్ జిల్లా.

## 42% రిజర్వేషన్ బందుకు మద్దతు:




శంషాబాద్.మన సాక్షి గొంతుకబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈనెల 18న తెలంగాణలో జరగబోయే బీసీ బందుకు శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం మద్దతు ప్రకటించింది. జరుగనున్న బంద్ సందర్భంగా శంషాబాద్ బస్టాండ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో మండల, టౌన్ మరియు ముదిరాజ్ సంఘ సభ్యులు అన్ని విధాలుగా పాల్గొనవలసినదిగా అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ పేర్కొన్నారు "రాష్ట్ర వ్యాప్తంగా బీసీల హక్కుల కోసం జరిగే ఈ బంద్ లో ప్రతి కార్యకర్త, సభ్యుడు చురుకుగా పాల్గొని తమ మద్దతును ప్రకటించాలి. 42% రిజర్వేషన్లు అమలు చేయడమే సమాజంలో సమానత్వం న్యాయం సాధించడానికి అవసరం" అని ఆయన అన్నారు.



## ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 17 హైదరాబాద్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ చేసిన బిల్లు కు హైకోర్టులో స్టే ఇవ్వడాన్ని మరియు శాసనసభ ఆమోదించిన బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహానికి నిరసనగా ఈనెల 18న జరగనున్న తెలంగాణ బంద్ కు సిపిఐ పార్టీ తన సంపూర్ణ పద్ధతిరిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియచేశారు.శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో సిపిఐ ముఖ్యలతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.గత ఏడున్నర దశాబ్దాలుగా బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారే తప్ప రాజ్యాంగం వారికి ఇచ్చిన హక్కులను బూర్జువా పార్టీలు హరించి వేస్తున్నాయని, ముఖ్యంగా సమాజానికి అందులోనూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలను న్యాయస్థానాలు కూడా పట్టించుకోవడంలేదని కనీసము సుప్రీంకోర్టు అయిన బీసీలకు అనుకూలంగా తీర్పు ఇస్తుందని ఆశ పడ్డామని కానీ 92 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఏమిటి... కేవలం 8 శాతం ఉన్న అగ్రవర్ణాలకు కూడా 50% రిజర్వేషన్లు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించిన వారికి న్యాయం చేయకుండా కోర్టు తీర్పు ఇవ్వడం దురదృష్టకర సంఘటనగా భావిస్తున్నామని ఆయన అన్నారు.ఈనెల 18న జరిగే తెలంగాణ బంద్ కు అన్ని పార్టీలు మద్దతు తెలిపారు సంతోషకరమైనప్పటికీ మరి అందరూ బందులో పాల్గొంటే బీసీ బిల్లుకు అడ్డుపడుతున్నది ఎవరు అని ప్రశ్నించారు. బీసీలు చేసిన ఉద్యమానికి దిమ్మ తిరిగి ప్రతి ఒక్కరూ దిగివస్తున్నారని షెడ్యూల్ తొమ్మిది లో చేర్చకుండా అడ్డుపడుతున్న పార్టీకి దేశవ్యాప్తంగా బీసీలు తగురీతిలో బుద్ధి చెపుతారని కాకపోతే సమయం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.ఆయన వెంట మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సైదులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సాక్షి మీడియా పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 17, (మనసాక్షి గొంతుక):ఏపిలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై అక్రమంగా పెట్టిన కేసును ఎత్తి వేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో సాక్షి దినపత్రిక, సాక్షి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు రావుల నాగిరెడ్డి, కన్నబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ, మండల జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి పలు పార్టీల నేతలు మద్దతు తెలిపారు. అనంతరం స్టేషన్ ఘన్‌పూర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రతీ ఒక్క జర్నలిస్టు తిప్పికొట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాత్రికేయులు తాళ్లపల్లి బాబు గౌడ్, మండల మోహన్, వంగ శ్రీనివాస్ గౌడ్, చిలుముల రమణాకర్, వంగ సదానందం, బిఆర్ఎస్ నేతలు చల్లా చందర్ రెడ్డి, మాచర్ల గణేష్ గౌడ్, కుంభం కుమార్, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అఖీలపక్షానికి మద్దతుగా ముస్లిం కమిటి



మన సాక్షి గొంతుక ప్రతినిధిబచ్చన్నపేట మండలం.బచ్చన్నపేట దుర్గమ్మ గుడి స్థలాన్ని అక్రమార్కులకు అప్పగించడాన్ని నిరసిస్తూన్న అఖిలపక్షానికి మేము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నమని బచ్చన్నపేట ముస్లీం కమిటి సభ్యులు అన్నారు.50 ఏళ్లుగా కబ్జాలో ఉన్న బచ్చన్నపేట దుర్గమ్మ గుడి స్థలాన్ని అక్రమంగా అక్రమార్కులకు కేటాయించడం నిరసిస్తూ ముస్లిం కమీటి బచ్చన్నపేట మసీద్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలపక్ష పార్టీలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని తెలిపారు. బచ్చన్నపేట దుర్గమత గుడి స్థలాం విషయం అక్రమంగా కేటాయింపు చేసినవారి పై చర్యలు తిసుకొవాలి.అఖీలపక్షంతో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వారితో పాటు వారి మద్దతుగా అన్నీ కార్యక్రమాలలో పాల్గొంటామన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటి సభ్యులు, సదార్ సమ్ సీర్,మున్నబాయి,గౌస్,అజీం,ఎక్బల్,షబద్దీన్,జహంగీర్,దస్తగిర్,షబ్బీర్,జావేద్,బషీర్,కాజమోయిద్దీన్,సత్తర్,నయుం,ఈసుబ్,సర్వర్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మధిర తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ గారి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మధిర తహసిల్దార్ కార్యాలయం ముట్టడిలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఆర్ గవాయ్ గారి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా చేయాలని, ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకొనెలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని తాసిల్దార్ కార్యాలయం సూపర్డెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది..




## శంకర్‌పల్లి రేవతి హై స్కూల్ లో దీపావళి సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్ లో శుక్రవారం దీపావళి, ఎల్లో కలర్ డే సంబరాలు కరెస్పాండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పాఠశాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపల్ విజయ్ శేఖర్, ఇన్చార్జ్ అర్చన, ఉన్నారు

## అక్టోబర్ 18న బీసీ బంద్ ను జయప్రదం చేయండి.




తిరుమలయపాలెం అక్టోబర్ 18 //మన సాక్షి గొంతుక న్యూస్//సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్18న బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజంద్ర ప్రసాద్ అన్నారు.తిరుమలాయపాలెం మండల విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9ని సుప్రీంకోర్టు,హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని,అభివృద్ధి నిరోధకమని,వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలోని బీసీ జేఏసీ రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలనే డిమాండ్ తో అక్టోబర్18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు మా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ బంద్ సంపూర్ణంగా జరగడం కోసం ప్రజలు,ప్రజాస్వామికవాదులు,విద్యార్థి,మేధావులు సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.బీసీలకు 42%రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినాయని అన్నారు.ఈ జీవోను రాష్ట్ర గవర్నర్,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీన్ని అమలులోకి రాకుండా రాష్ట్ర గవర్నర్,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీన్ని అమలు కాకుండా తొక్కి పట్టడం సరైంది కాదని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రేపు జరిగే బీసీ బంధులో న్యూడెమోక్రసీ శ్రేణులు సంపూర్ణంగా పాల్గొంటారని ప్రజలు ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి...

## ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండం నగరంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తోకలిసి రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు.గోదావరిఖని లోని సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల అభివృద్ధి పనులు, గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక నిర్మాణ పనులు, రామగుండం మసీదు టర్నింగ్, రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైల్వే స్టేషన్ ఎదురుగా జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సమ్మక్క సారలమ్మ గద్దల అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి, ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్టిపిసి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జంక్షన్ అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. మసీదు టర్నింగ్ పాయింట్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అంతకుముందు రామగుండం మున్సిపల్ కార్యాలయంలో నగర అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల 8 లక్షల రూపాయల డీ.ఎం.ఎఫ్.టీ నిధుల ద్వారా నగరంలో 181 అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని, వీటికి సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరగా చేపట్టి పనులు గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎన్టిపిసి సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా 8 కోట్ల 55 లక్షల రూపాయలతో 31 అభివృద్ధి పనులు మంజూరు చేసామని, వీటిలో చాలావరకు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయని, అభివృద్ధి పనులకు నిధులు ఆటంకం లేనందున ఎక్కడ ఆలస్యం కాకుండా త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేలా అధికార యంత్రాంగం పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ మరియు జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్జి పై దాడిచేయడం న్యాయ వ్యవస్థ పై దాడి చేయడమే



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 17 హైదరాబాద్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ తెలిపారు నేరేడుచర్లలో తహసీల్దారు కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మరియు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా ఉద్దేశించి వారు మాట్లాడుతూ... సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ పై దాడి చేయడమేనని, మన దేశ ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని,మన రాజ్యాంగం పై దాడి చేయడమేనని మన లౌకిక వ్యవస్థ పై దాడి చేయడమేనని ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కిషోర్ రాకేష్ పై తీవ్ర చర్యలు తీసుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు.సనాతన ధర్మం పట్ల జస్టిస్ గవాయి తన అభిప్రాయాన్ని తెలియజేశాడని అది అతనికున్న వాక్ స్వాతంత్రంలో భాగమని గుర్తించకుండా సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడారు అనే వంకతో న్యాయమూర్తి పైన కాలి బూటుతో దాడి చేయడాన్ని దేశ ప్రజలందరూ గమనించాలని కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల కాలంలో అభ్యుదయవాదులను లౌకికవాదులను భౌతికంగా హతమారుస్తున్నారని అందుకు ఉదాహరణ గౌరీ లంకేష్ మరియు గోవింద పన్సారే లాంటి హత్యలే ఇందుకు ఉదాహరణ అని సనాతన ధర్మానికి కాలం చెల్లిపోయిందని, జస్టిస్ గవాయ్ అభిప్రాయపడితే భౌతిక దాడికి దిగుతారా అని ఇదేనా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం అని ఇదే నా దేశభక్తి అంటే అని ఇలాంటి దేశద్రోహులవల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశం తల దించుకునే పరిస్థితి దాపురిస్తుందని ఈ దేశంలో మాట్లాడే అర్హతను ప్రజలు కోల్పోయారా అనే అనుమానం వస్తుందని అతడు ఏదైనా తప్పు మాట్లాడితే న్యాయపరమైన.చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప భౌతిక దాడులకు దిగటం అది కోర్టు హాల్లోనే సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పైన దాడి చేయడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి చంద్రయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఇంజమూరి శంకర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ చందమళ్ల గోపి అపరారపు వెంకన్న. సాయి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడితే జర్నలిస్టులు పై కేసులా





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ప్రజల సమస్య లను వెలుగులోకి తీసుకొస్తున్న సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా,మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు,సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు,సిపిఐ జిల్లా నాయకులు బెజవాడ రవి బాబు, బిజేపీ జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు,మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శి పాగి బాలస్వామి,చేకూరి వినోద్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా మధిర సాక్షి పత్రిక ఆర్ సి ఇంచార్జి అట్లూరి సాంబిరెడ్డి,సాక్షి మీడియా డివిజన్ రిపోర్టర్ చేకూరి వినోద్ ఆధ్వర్యంలో శుక్రవారం మధిర అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగు తీస్తున్నందుకే జర్నలిస్ట్ లపై ఏపీ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టారని వారు తీవ్రంగా ఖండిచారు.జర్నలిస్టుల సహకారతోనే అనేక రాజకీయ పార్టీ లు అధికారం లోకి వచ్చాయని వారు గుర్తుచేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం లో ఉన్న ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ప్రజల దృష్టికి తీసుకవచ్చారని దీనిని తట్టుకోలేకనే ఏపీ ప్రభుత్వం పోలీసుల చేత సాక్షి మీడియా పై వేధింపులకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు.అనంతరం జర్నలిస్టులు,రాజకీయ పార్టీ నాయకులు ప్లకార్డులు పట్టుకొని నల్ల బ్యాడ్జిలు ధరించి నినాదాలు చేసుకుంటా తహసీల్దార్ కార్యాలయం కు వచ్చి ఆర్ ఐ బాను ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సాక్షి జర్నలిస్ట్ లు గంధం శ్రీనివాసరావు,వెంకన్న, రామారావు,వీరాస్వామి వివిధ పార్టీ నేతలు వై.వి అప్పారావు, అరెగ శ్రీనివాసరావు,యన్నం కోటేశ్వరరావు,తలుపుల వెంకటేశ్వర్లు,మునుగోటి వెంకటేశ్వర్లు,మంద సైదులు, పడికంటి మురళి,చిలివేరు సాంబశివరావు,పాపట్ల రమేష్, సుమంత్,ఆర్యవైశ్య సంఘం మాజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మినరసింహారావు,మాధవరపు నాగేశ్వరావు,ప్రజా సంఘాల నాయకులు ఆళ్ల కృష్ణా,గోవిందు, ఎమ్మార్పీఎస్ నాయకులు కనకపూడి శ్రీను మాదిగ,కూరపాటి సురేష్ మాదిగ,మారపాక ఆశీర్వాదం మాదిగ,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అదూరి అబ్రహం,రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జంగా నరసింహ రెడ్డి,టీవి రెడ్డి,ఎల్.వి రెడ్డి,జె.వి రెడ్డి,బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు పట్టాభి రామ శర్మ, యూత్ నేతలు వాల్మీకి పవన్,సీనియర్ జర్నలిస్ట్ లు ధనిశెట్టి శ్రీనివాసరావు, రామోజీ యోగేష్,మిరియాల శ్రీనివాసరావు, మక్కెన నాగేశ్వరావు,రావిరాల శశి కుమార్,తాళ్లూరి అప్పారావు, సుంకర సీతారాం,పల్లబోతుల ప్రసాదరావు,వేములకొండ రాము, చల్లా శ్రీనివాస్ రెడ్డి,మువ్వా రామకృష్ణ,దుబాసి రాజేష్,కటికల శ్యామ్,కంచపోగు గణేష్, వేముల నవీన్,కె.కిషోర్,తలారి రమేష్,చల్లా నరసింహరెడ్డి,ఇరుగు పుల్లారావు, మంద అశోక్, కందుకూరు నరేష్,కోట వెంకట్,రామారావు, సాయి,కోన నరసింహ రావు,సాక్షి యాడ్స్ ఇంచార్జ్ రవి తదితరులు పాల్గొన్నారు.



# దాడి చేసిన వారిని శిక్షించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.బచ్చన్నపేట మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు చీఫ్ జడ్జెస్ బి ఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి బచ్చన్నపేట తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ,దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షపడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో విచారణ చేయించాలి ఇలాంటి సంఘటన పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలీ చీఫ్ జడ్జిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిణ దాడిగానే ఉన్నది ఈ దాడిని సమస్త భారతీయులను దుర్భానికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించరు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల ఇన్చార్జ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల కుమారస్వామి మాదిగజిల్లా నాయకులు నల్ల అంజయ్య మాదిగ, జిల్లా నాయకులు నల్ల అంజయ్య మాదిగమండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు జింగిటి సుధాకర్ మాదిగ మండల సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు జిల్లా నాయకులు బిచ్చల నరసింహులు సురేష్ బందారం సురేష్ కొమ్ము శ్రీకాంత్ భాను చింటూ సంపత్ మాది గ తదితరులు పాల్గొన్నారు,




# సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తి పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి.



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 17 హైదరాబాద్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి. రఘు మాదిగ అధ్యక్షులు . మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చని. దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయ అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి మీద దాడి ఎందుకు చేశారో మాజంలో ఉన్న దళితులందరూ మరియు మేధావులందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుదు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి వేర్పుల గణేష్ మాదిగ ఉపాధ్యక్షుడు హర్షం సుధాకర్ మాదిగ మరియు అర్షం అనిల్ సిల్వర్ ప్రవీణ్ మాదిగ శ్రీకాంత్ మాదిగ పెండేల కరుణాకర్ మాదిగ కుమార్ పరికి ప్రతిష్ మాదిగ పరికి భాస్కర్ మాదిగ కుక్క ముడి గా రాజు మాదిగ శనిగరం శిరిడి సాయి మాదిగ మాదాసి సురేష్ మాదిగ మోర ఐలయ్య మామిడి కుమార్. మాదాసి మామిడిపల్లి చీరలు సూరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల' నిబంధనపై చట్ట సవరణకు మద్దతు:



మన సాక్షి శంషాబాద్‌శాసనసభలో 'ఇద్దరు పిల్లల' నిబంధనపై చేపట్టిన చట్ట సవరణను శంషాబాద్ మునిసిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ హర్షంతో స్వాగతించారు. ఈ సవరణ దేశ, రాష్ట్ర అభివృద్ధికి జనాభా నియంత్రణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టిన సమర్థవంతమైన చర్య అని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారికి పోటీ చేసే అవకాశం కల్పించడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుందని బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ తెలిపారు. ఈ చట్ట సవరణ స్థానిక రాజకీయాలను సానుకూలంగా ప్రభావితం చేస్తూ, ఎక్కువ సంతానం ఉన్నవారి పాల్గొనడం ద్వారా ప్రజాస్వామ్య విలువల పునరుద్ధరణకు అవకాశం కల్పిస్తుందన్నారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు, పాలక వర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ శాఖ పనితిరుపై కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం






మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్‌ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ పనితీరుపై ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సాధనలో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు.పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కి అనుగుణంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సబ్‌స్టేషన్ల స్థాపనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఖమ్మం జిల్లాలో పారిశ్రామిక అవసరాల కోసం రెండు 400 కేవీ సబ్‌స్టేషన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, కొత్త పారిశ్రామిక పార్కుల మంజూరుతో విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు.విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగకుండా ప్రతి వారం పొలంబాట కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.వరదలు,వర్షాల సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న విద్యుత్ సిబ్బంది కృషి ప్రశంసనీయమని పేర్కొని, వారి కోసం ప్రత్యేక యూనిఫామ్ అందించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులూ,సిబ్బందీ సమిష్టిగా పనిచేస్తే విద్యుత్ శాఖ మరింత ప్రతిష్ఠ సాధిస్తుందని అన్నారు.గతంలో పదోన్నతులు, బదిలీలు నిలిచిపోయినా,ప్రజా ప్రభుత్వంలో అవి పారదర్శకంగా జరుగుతున్నాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా పూర్తి చేశామని తెలిపారు.ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అత్యంత కీలకమని, రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం సీరియస్‌గా పనిచేస్తోందని పేర్కొన్నారు.ఎన్‌పీడీసీఎల్ సిబ్బందికి యూనిఫామ్‌తో పాటు విద్యుత్ అంబులెన్స్‌లను టెక్నీషియన్లు, పరికరాలతో ప్రతి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.డయల్ 1912 సేవలను మరింత బలోపేతం చేయాలని, తానే స్వయంగా కాల్ చేసి పరీక్షిస్తానని చెప్పారు.ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు.ఇందిరా సౌర గిరిజన వికాసం పథకాన్ని రూపుదిద్దుకోవాలని సూచిస్తూ,ఆర్ఓఎఫ్ఆర్ పంటలకు సాగు నీరు అందించేందుకు సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.నీటి పారుదల కాల్వలు, మీడియం ప్రాజెక్టులు,దేవాదాయ భూముల వద్ద సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు స్థాపించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.మహబూబ్‌నగర్,ఖమ్మం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరా వ్యవస్థను అమలు చేయనున్నట్లు తెలిపారు.గృహజ్యోతి లబ్ధిదారులకు జీరో బిల్లు అందిస్తూ,ప్రభుత్వం ప్రతి కుటుంబం కోసం చెల్లించే విద్యుత్ బిల్లును స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎన్‌పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,విద్యుత్ శాఖ డైరెక్టర్లు,సిఈలు,ఎస్ఇలు, డి.ఇలు,ఏ.డీ.ఇలు పాల్గొన్నారు.




# సరికొత్త తరహాలో మోసాలు చేస్తున్న సైబర్ నేరగాళ్లు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 17 హైదరాబాద్ సరికొత్త మోసాలతో వృద్ధురాలిని మోసం చేసి రూ.35.23 లక్షలు కాజేసిన సైబర్ ముఠా.లండన్‌లో ఉన్న కుమారుడికి ప్రమాదం జరిగిందని తల్లిని మోసం చేసిన సైబర్ ముఠా.హైదరాబాద్‌కు చెందిన 61 ఏళ్ల మహిళకు వాట్సాప్ కాల్ చేసిన స్టీవ్ అనే వ్యక్తి.. లండన్ ఎయిర్‌పోర్టులో ఆమె కుమారుడికి ప్రమాదం జరిగిందని చెప్పిన స్టీవ్ అనే వ్యక్తి.ఐడెంటిటీ లేకపోవడంతో ఆస్పత్రిలో చేర్చుకోవట్లేదని చెప్పిన దుండగుడు.తన కుమారుడికి చికిత్స చేయించాలని స్టీవ్‌కు విజ్ఞప్తి చేసిన వృద్ధురాలు.చికిత్స పేరిట వృద్ధ మహిళ నుంచి రూ.35.23 లక్షలు వసూలు చేసిన దుండగుడు కుమారుడి ఫోటో, వీడియో చూపించాలని స్టీవ్‌ను అడిగిన బాధితురాలు.దుండగుడు నిరాకరించడంతో.. కుమారుడికి నేరుగా ఫోన్ చేసిన బాధితురాలు.తాను క్షేమంగా ఉన్నానని హైదరాబాద్‌లోని తల్లికి చెప్పిన కుమారుడు.. మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# మద్యం టెండర్లకు చివరి రోజు నేడే..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 17 హైదరాబాద్ అక్టోబర్ 18 తో మద్యం టెండర్లుకు గడువు ముగియనుంది. అయితే గతేడాది 1.31 లక్షల దరఖాస్తులు రాగా ఈ ఏడాది డిమాండ్ తగ్గింది. ఈసారి లక్షలోపే దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతుండగా బుధవారం వరకూ 9,600 దరఖాస్తులు మాత్రమే రాగా, గురువారం ఒక్కరోజే 10 వేల దరఖాస్తులు వచ్చాయి. అని అధికారులు తెలిపారు.శనివారంతో గడువు ముగియనుండటంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. రియల్ ఎస్టేట్, బిజినెస్ మందగమనమే కారణమని చెబుతుండగా, సిండికేట్ లాగా మారి పోటీ లేకుండా దరఖాస్తులు వేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

## మూఢనమ్మకాలకు అడ్డాగా మారిన ఆత్కూరు వైపు

# వెళ్లే బైపాస్ రోడ్డు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్‌మధిర మున్సిపాలిటీలోని ఎంప్లాయిస్ కాలనీ మీదుగా ఆత్కూరు వెళ్ళు బైపాస్ రోడ్డు మూఢనమ్మకాలు అడ్డగా మారినది. బైపాస్ రోడ్డు దగ్గరలో ఉన్నటువంటి ఠాగూర్ గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణ ప్రాంతమైన మూడు రోడ్లు కూడాలని అడ్డాగా మార్చుకొని మూఢనమ్మకాలకు ఒక ప్రత్యేక ప్రాంతంగా ఏర్పాటు చేసుకొని అనేక కార్యకలాపాలు చేయటం జరుగుతుంది.ఇక్కడ దగ్గర్లో ఉన్నటువంటి ఠాగూర్ గ్రోబుల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలు మరియు ఇటుగా వెళ్ళు వాహనదారులు పాదాచార్యులు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని పసిపిల్లలు పెద్దలు తిరుగు ప్రాంతాన్ని మూఢనమ్మకాలకు అడ్డాగా మార్చిన కొంత మంది వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్న పిల్లలు ఆట స్థలంగా ఉన్నటువంటి ప్రాంతాన్ని నిమ్మకాయలతో పసుపు కుంకుమతో నల్లకోళ్లతో నల్ల త్రాలతో ఎర్ర నీళ్లతో భయంకరంగా చేస్తూ ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని మధిర మున్సిపల్ కమిషనర్ కి మరియు పోలీస్ వారికి విజ్ఞప్తి చేస్తూ వెంటనే ఈ చర్యలకు పాల్పడే వారిని నిలిపివేయాలని ప్రజలు కోరడం జరిగినది.



## యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మహీంద్రన్ ను

# మర్యాద పూర్వకంగా కలిసిన

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్‌డీసీసీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక చేయడానికి ఏఐసిసి పరిశీలకులుగా విచ్చేసిన కే మహేంద్రన్ మధిర ఏ బ్లాక్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఆ సమావేశానికి బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు హాజరై తమ అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు తోటపల్లి స్వామి,గాంధీ పథము నియోజకవర్గ కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు,ఉపాధ్యక్షులు బానోతు జ్వాలా,కోశాధికారి గాలి రాము గౌడ్,సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు,అంతోటి వెంకటేశ్వర్లు,మంద హైమవతి, అంతోటి జయకుమారీ,అన్నేపాక అరుణ్ కుమార్,యువ నాయకులు అడ్వకేట్ వంశీ కృష్ణ,యూత్ కాంగ్రెస్ సభ్యులు అంతోటి ముత్తు స్వామి,మంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తోడేళ్లు మేకల మందకు కాపలా ఉంటాయా?



షాద్ నగర్. మన సాక్షి గొంతుకతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన కోసం తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు బహుజన సమాజ పార్టీ (బీఎస్పీ) స్వాగతం పలికిందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ తెలిపారు. దేశంలో 52 ఏళ్లు కాంగ్రెస్, 16 ఏళ్లు బిజెపి పేరిట అగ్రకులాల పాలన జరిగిందని, రాష్ట్రంలో 11 ఏళ్లు టిడిపి పేరిట కమ్మలు, 9 ఏళ్లు బిఆర్ఎస్ పేరిట వెలమలు పరిపాలన చేశారని, ఈ పార్టీలు రంగులు మారుస్తూ బీసీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయం చేసి మోసం చేశాయని ఆయన ఆరోపించారు.అగ్రకులాలకు %జుబౌ% రిజర్వేషన్ తెచ్చేందుకు కాంగ్రెస్, బిజెపి ఒక్కటైనప్పటికీ, బీసీల 42 శాతం రిజర్వేషన్ విషయంలో ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ కపట నీతి ప్రదర్శిస్తున్నాయని, బీసీల అభివృద్ధిని ఓర్వలేక వెనుకడుగు వేస్తున్నాయని విమర్శించారు. “తోడేళ్లు మేకల మందకు కాపలా ఉంటాయా?” అంటూ, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీల అభివృద్ధి కోసం ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినప్పటికీ, బీసీ బిల్లును పార్లమెంట్‌లో పెట్టకుండా ఆలస్యం చేస్తూ బిజెపి తన బీసీ వ్యతిరేక వైఖరిని మరోసారి నిరూపించుకుందని, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ కూడా బీసీ బిల్లుపై బిజెపిని ఒత్తిడి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ బీసీ వ్యతిరేక పార్టీగా నిరూపితమైందని ఆయన విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ ఓట్ల కోసం ఈ పార్టీలు ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నాయని, బీసీ సమాజం పాలను పాలు, నీళ్లను నీళ్లుగా వేరు చేసి, బీసీ ఉద్యమానికి స్వచ్ఛత చేకూర్చాలని పిలుపునిచ్చారు.అగ్రకుల పార్టీల జెండాలను దించి, బహుజన జెండా, బీసీ ఎజెండాను ఎత్తుకోవాలని, బీసీలపై జరుగుతున్న అన్యాయాలపై బంద్ జరగాలని, అగ్రకుల పార్టీలను గొంతెత్తి నిలదీయాలని దొడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. “జనాభా ఎంతో, వాటా అంతే” అనే సూత్రంతో బీఎస్పీ పనిచేస్తూ, బీసీలతోపాటు అణచివేయబడ్డ కులాల అధికార ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. రాజ్యాంగాన్ని చేతపట్టి శాంతియుత బంద్ చేపట్టాలని, లేనిపక్షంలో అగ్రకుల పార్టీలు కుట్రలు చేసి, బీసీ యువతపై పోలీస్ కేసులు పెట్టి, జైలు పాలు చేసి ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.




## రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం అక్టోబర్ 18 //మన సాక్షి గొంతుక న్యూస్//

అక్టోబర్ 18న చేపట్టే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి ఇజ్రాయిల్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో శు క్రవారం అఖిలపక్ష పార్టీల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ..ఎస్సి,ఎస్టీల మరిగానే రాష్టంలో 53 శాతం ఉన్న బీసీలు అందరికి 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేవరకు బీసీ వర్గాల ప్రజలందరూ కూడా ఏకతాటిపైకి వచ్చి కేంద్రం ప్రభుత్వం మరియు నరేంద్ర మోడీ పై ఒత్తిడి తీసుకొనివచ్చి 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు అందరూ కూడా కలిసి పోరాటం చెయ్యాలని అన్నారు బిసిలకు 42 శాతం అమలు చేసినప్పడే బిసి వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని కావునా బీసీల వర్గాల ప్రజలందరూ కూడా ఐక్యమత్యం గా కలిసి పోరాటం చేసే సమయం ఆసన్నమైందని అందరూ ముందుకు కదిలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అఖిలపక్షం పార్టీల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు రేపాకుల శివలింగం ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం. బి ఆర్ ఎస్ నాయకులు పోలే పొంగు వెంకటేశ్వర్లు. గంట కృష్ణ. అశోక్.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంఘాల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు పోటీ చేసేందుకు అవకాశం:



మన సాక్షి గొంతుక.హైదరాబాద్: స్థానిక సంఘాల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పోటీ చేసే అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్ గౌడ్ కి జుర్కి రమేష్ పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జుర్కి రమేష్ పటేల్ మాట్లాడుతూ, “ఈ నిర్ణయం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుంది. స్థానిక ఎన్నికల్లో ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం కల్పించడం ద్వారా ప్రజల హక్కులు రక్షణ పొందతాయి. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్ గౌడ్ చూపిన చైతన్యం స్థానిక ఎన్నికలలో ప్రజల న్యాయ హక్కులను గౌరవించడం అవగాహనకు సూచిక” అని పేర్కొన్నారు.అధికారుల ఈ నిర్ణయాన్ని స్థానికులు సానుకూలంగా స్వీకరించి, అభినందనలు తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన లింగాల కమల్ రాజు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గంలో పలు మండలాల్లో పర్యటించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మొదటిగా కోమట్లగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య మరియు లచ్చిరెడ్డి లను పరామర్శించారు.అనంతరం ప్రొద్దుటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరు స్వామి మనుమళ్ల పంచకట్టు వేడుకకు హాజరైనారు.అనంతరం రామాపురం గ్రామంలో సిపియం నాయకులు గుడిపూడి వెంకటేశ్వరరావు తండ్రి మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.అనంతరం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన పాస్టర్ ఆగమని ప్రకాష్ భార్య మరియు ఇద్దరు పిల్లలు ప్రమాదంలో మరణించగా వారిని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు,మాజీ రైతుబంధు నాయకులు మంకెన రమేష్,మాజీ ఎంపీపీ రత్నాకర్, పార్టీ మండల నాయకులు వంకాయలపాటి లచ్చయ్య,గడ్డం శ్రీను,సామినేని అప్పారావు, బోనకల్ మండలానికి చెందిన పార ప్రసాద్,బంధం నాగేశ్వరావు,గద్దల వెంకటేశ్వర్లు,యంగల కనకయ్య తదితర చింతకాని,బోనకల్ మండలాల,సంబంధిత గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# లిపోషణ మాసం ముగింపుబిఆరోగ్య తెలంగాణ దిశగా మరో అడుగులి.






తిరుమలాయపాలెం అక్టోబర్ 18 //మన సాక్షి గొంతుక న్యూస్//

తిరుమలయపాలెం :... ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోషణ మాసం కార్యక్రమాన్ని హస్నాబాద్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ ఎం కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోషణ మాసం ఘనంగా నిర్వహించబడింది.ఐసిడిఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్) పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం ప్రతి అంగన్వాడి కేంద్రం ఆరోగ్య అవగాహన కేంద్రాలుగా మారాయి. ఈ సందర్భంగా పోషకాహారం ప్రాముఖ్యతను తెలియజేస్తూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు యువతలు పాల్గొని అవగాహన సమావేశం నిర్వహించారు. “ సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం అన్న నినాదంతో పోషణ పై విస్తృత సైతాన్యాన్ని కల్పించారు. హస్నాబాద్ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి హస్నాబాద్ గ్రామానికి చేరుకొని అక్కడ మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించినారు గర్భిణి స్త్రీలకు పోషకాహార లోపం తో ఏ విధమైన సమస్యలు తలెత్తుతాయో అనే అంశం పైన సుబ్లేడు పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ బి వసుంధర మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లు పిల్లలకు ప్రోటీన్ ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేయవలసిన అవసరం ఉంటుందని. మొదటి ప్రభుత్వ దవాఖానాల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని పరిపూర్ణమైన గర్భవతులుగా ఉంటూ తొమ్మిది మాసాల వరకు గర్భ సమయంలో క్రమం తప్పకుండా ప్రభుత్వ దవాఖానాల నుండి మెరుగైన సేవలు అంది పుచ్చుకోవాలని కోరినారు.మండల స్థాయిలో నిర్వహించిన పోషక వాగ్దానాలు ర్యాలీలు పోషకాహార ప్రదర్శనలు ప్రజల్లో మంచి స్పందన రాబట్టాయి. పౌష్టికాహారమే ప్రాణదారమన్న సందేశం తో అన్ని వయసు వర్గాల వారిలో అవగాహన పెంపొందించటమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు తెలిపినారు.పోషణ మాసం ముగిసినప్పటికీ ప్రజల్లో సరైన ఆహారపు అలవాటు ప్రోత్సహించటం పోషకాహార లోపంతో బాధపడుతున్న వర్గాలను గుర్తించి వారికి సాయం అందించడం కొనసాగిస్తామని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వైద్యపరంగా ఇప్పుడు అన్ని రంగాలుగా ముందున్నదని ప్రభుత్వపరంగా వైద్య సేవలు చేయటానికి అందుబాటులో అన్ని వైద్య సౌకర్యాలు ఉన్నాయని, అంగన్వాడి కేంద్రం ద్వారా పోషకాహార లోపం లేకుండా గ్రామాల నుండి చైతన్యం రావాలని అందుకే అంగన్వాడి కేంద్రాలలో పోషకాహారం పిల్లలకు అందించడంలో ప్రభుత్వం అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉందని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం కవిత, సూపర్వైజర్స్ టి సావిత్రి, ఎం సావిత్రి, టి లక్ష్మి, సుబ్లేడు ప్రభుత్వ వైద్యాధికారి బి వసుంధర, దమ్మాయిగూడెం ప్రభుత్వ వైద్యాధికారి నిరోష, హెల్త్ సూపర్వైజర్ పి వినయ్ కుమారి హస్నాబాద్ పంచాయతీ కార్యదర్శి నర్మదా రెడ్డి, బి.సుక్య, సుబ్లేడు అంగన్వాడీ టీచర్ మామిడాల ఉపేంద్ర కొత్తపల్లి సునీత గీత ఇర్రి పద్మ గాదరి మధుసూరమ్మ మెంటం నిర్మల చిలక బత్తిని జయమ్మ ధరావత్ లలిత, సాలె విజయరాణి పప్పుల కవిత కమటం పద్మ సునీత హారిక, చిలకల బుచ్చమ్మ గండమల్ల పద్మ వశ పొంగు గాయత్రి నెల్లుట్ల పుష్పవతి భాశపొంగు శ్వేత మండలంలోని అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.






## విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య రక్షణ పై అవగాహన కార్యక్రమం.

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్

ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున మధిరలో నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు సిపిర్ మరియు పొగాకు ఉత్పత్తులు మరియు మత్తు పదార్థాలు మరియు మానసిక సమస్యలపై 14416 టెలి మానస్ గురించి విద్యార్థిని విద్యార్థులకు దెందుకూరు పీహెచ్సీ వైద్యులు సాయి ప ృద్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ రామ్మోహన్ నాయక్ మధిర పిపి యూనిట్ మరియు డాక్టర్ హేమలత పల్లె దవాఖాన వైద్యులు మరియు సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు,హెచ్ ఈ ఓ గోవిందు హెచ్ఎస్ లంకా కొండయ్య,హెచ్ ఎ గుర్రం శ్రీను ఆశ కార్యకర్తలు ఆధ్వర్యంలో మధిరలో నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించినారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నారాయణరావు,ప్రిన్సిపాల్ వనజ,అధ్యాపక బ ృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## హమాలీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూర్(ఎం)మండలంపల్లెర్ల గ్రామ హమాలీ సంఘం కార్మికుడు గర్షకోట లింగయ్య మ ృతి చెందరూ వారి కుటుంబాన్ని పరామర్శించిన హమాలీ సంఘం కార్మికులు వారి కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు,ఈ సందర్భంగా అధ్యక్షులు లోడి శ్రీహరి మాట్లాడుతూ మాతో పాటు ప్రతీ పనిలో ముందు వుండే వారు కష్టానికే కన్నీళ్లు తెప్పించే వ్యక్తి మా నుండి దూరం కావడం చాలా బాధాకరం వారు వారి మ ృతికి సంతాపం తెలియజేస్తూ,హమాలీ సంఘానికి చేసిన సేవా మరువలేనిది,వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమం లో హమాలీ సంఘం అధ్యక్షులు లోడి శ్రీహరి ఉపాధ్యక్షులు,వెంకట్ రెడ్డి మాజీ అధ్యక్షులు స్వామి,హమాలీ సంఘం నాయకులు గోపాల్,బాలయ్య, నర్సయ్య,కిష్టయ్య, అంజయ్య,అయిలయ్య, యాదయ్య,మచ్చగిరి,గోపాల్, ఉప్పలయ్య, అయిలయ్య,కుమార్,దశరథ,సంపత్,తదితరులు పాల్గొన్నారు,

## బీసీల అభివ ృద్ధి కోసం బందుకు సహకరించండి



అక్టోబర్ 17 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ తెలంగాణ బందు ప్రకటించినారు కావున బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు.. బిఆర్ఎస్ పార్టీ తరపున బందుకు సంఘీభావంగా నైతిక మద్దతు తెలుపడం జరిగింది,కావున బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు,కార్యకర్తలు,గ్రామశాఖ అధ్యక్షులు ఇట్టి బంద్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయండి,బీసు చందర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు...



## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

అక్టోబర్ 17 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ షఫీయుద్దీన్ కు మెమొరండం అందజేస్తూ,భారత దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు చీఫ్ జెస్టిస్ బీ ఆర్ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష? మాదిగ పిలుపు మేరకు ఆత్మకూర్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంఆర్పిఎస్ నాయకులు,దళిత సంఘాల నాయకులు,ప్రజా స్వామిక వాదులు నిరసన తెలియజేసిన అనంతరం డిప్యుటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమములో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ,రెడ్డి జేఏసీ పక్షానా మద్దతుగా ప్రజా స్వామిక వాదులు యాస ఇంద్రారెడ్డి,వి ఎచ్ పి యస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,ముప్పిడి మహేష్ మాదిగ,కదిరే దశరథ మాదిగ, గట్టు బాబు మాదిగ, సురేష్ మాదిగ, అనిల్ మాదిగ, ఎడ్ల రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.




జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం నిరసన ధర్నాను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ..సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర?ంచుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు .ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సిజే పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య సూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష? మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బోల్లె అనిల్ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, సీనియర్ నాయకులు నక్క సతీష్, నియోజకవర్గ ఇంచార్జి బొల్లరపు దివాకర్ ఉమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, విద్యార్థులు నవీన్,రాజేష్,పవన్,కల్యాణ్,రాజు,శశి,వంశీ,అనిల్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 17, (మనసాక్షి గొంతుక):రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం చిల్పూరు మండల కేంద్రం, మల్కాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం చిల్పూరులో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి అవుతుందని అన్నారు. 23వేల కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఐకెపి సెంటర్లతో మహిళలకు ఉపాధి, రైతులకు సరైన మద్దతుధర లభిస్తుందన్నారు. సన్నధాన్యం క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిల్పూరు గ్రామానికి 40 ఇందిరమ్మ ఇండ్లు అదనంగా ఇస్తానని హామీ ఇచ్చారు. సంవత్సర కాలంలో చిల్పూరుగుట్ట దేవస్థాన అభివృద్ధికి, మండల కార్యాలయాల కాంప్లెక్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, ఆర్డీఓ వెంకన్న, ఏవో, మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం బిసి బందుకు సహకరించండి



అక్టోబర్ 17 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కోసం,బీసీల హక్కుల కోసం బీసీ సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చిన బంద్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు పూర్తి మద్దతు తెలియచేసారు,రాష్ట్ర పార్టీ సూచన మేరకు,జిల్లా నాయకులు మండల నాయకులు మీ గ్రామాలలో బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన బంద్ లో పాల్గొని ఈ యొక్క బంద్ ను విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము,
బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్...

# విజయవంతమైన జిల్లా అధ్యక్షుని ఎన్నిక అభిప్రాయ సేకరణ కార్యక్రమం



మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్మధిర స్థానిక రెడ్డి గార్డెన్స్ నందు నిర్వహించిన ఖమ్మం జిల్లా డీసీసీ నూతన అధ్యక్షుని నియామకం కొరకు అభిప్రాయ సేకరణ మధిర నియోజకవర్గం నుండి ఏ బ్లాక్ మధిర,బోనకల్,ఎర్రుపాలెం మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నుండి ప్రతి ఒక్కరిని విడి విడిగా పిలిచి అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్రన్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మహేంద్రన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుని ఎన్నిక పారదర్శకంగా జరగటం కోసం గ్రామస్థాయి నుండి ప్రతి కాంగ్రెస్ నాయకుల అభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు వివిధ హెూదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఫామ్ హౌస్ యజమానుల అవగాహన సదస్సు

## ఫామ్ హౌస్ లపై పోలీసుల నిఘా

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నంఇకనుండి ఫామ్ హౌస్ లపై పోలీసులు నిఘా ఉంటుందని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన ఫామ్ హౌస్ ల యజమానులతో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాల నిర్వహణకు తావు లేదని వీటిని అతిక్రమించొద్దని ముద్ర రేవ్ పార్టీలకు అనుమతించబోమని ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు అధ్యక్షతన రిసార్ట్ ఫామ్హౌస్ యజమానుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రిసార్ట్ ఫామ్హౌస్ ల పూర్తి వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. ఫామ్ హౌస్ రిసాట్ల వివరాలను రాచకొండ పోలీస్ కమిషనరేట్ సైట్లో పొందుపరచడం జరుగుతుందని, నగర శివారులో అత్యధికంగా ముద్దుల రేవు పార్టీలు జరుగుతున్నాయని, అలాంటి అసాంఘిక కార్యక్రమాలను జరగకుండా నివారించేందుకు బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని, హెచ్చరించారు. వీటిలో జరిగే వీకెండ్ ఇతర కార్యకలాపాల సందర్భంగా మద్యం డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వాడకాన్ని నిషేధించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు ఒకదాని పేరుతో తీసుకొని మరొక రకమైన కార్యకలాపాలు నిర్వహించే వారిపై యజమానుల దృష్టి కేంద్రీకరించాలన్నారు. అలాగే భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ఇలాంటి కార్యకలాపాలు దెబ్బతిస్తాయని గుర్తు చేశారు. ఒకవేళ మద్యం సేవించాలనుకునే సందర్భంలో ఎక్సైజ్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమతులు పొంది ఉండాలని గుర్తు చేశారు. కుటుంబ సమేతంగా నిర్వహించే పార్టీల సైతం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఇలాంటి పార్టీలు జరుగుతున్న సందర్భంలో సంబంధిత పోలీస్ స్టేషన్లో తప్పనిసరిగాయజమానులు సమాచారం ఇవ్వాలని తెలిపారు. రిసార్ట్ ఫామ్హౌస్ ల్లో రికార్డింగ్ డ్యాన్సులు వంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితులలో అనుమతించబోమన్నారు. ఇతర దేశస్తులు సైతం ఆయా ప్రాంతాలలో వస్తున్న తరుణంలో సంస్కృతిలో కూడా మార్పులు వస్తున్నాయని, నిజమైన మన సంస్కృతి దెబ్బ తినకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. పగలు రాత్రి అని తేడా లేకుండా పోలీసు వారు తప్పనిసరిగా గస్తీ కాస్తారని వివరించారు. క్రైమ్ ని తగ్గించడంతోపాటు రౌడీషీటర్స్ డ్రగ్స్ గంజాయి నిర్వహించే ప్రక్రియ వేగంగా జరుగుతుందన్నారు. రిసార్ట్ లు అద్దకు ఇచ్చే తరుణంలో తప్పనిసరిగా నిర్వాహకుల గుర్తింపు కార్డులను తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి రిసార్ట్ ఫామ్ హౌస్ లో పరిధిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే రోడ్డు భద్రతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని హెల్మెట్ లేకుండా మద్యం సేవించి వేగంగా డ్రైవింగ్ చేయడం నేరమని తమ కుటుంబాలకు రోదన మిగిల్చకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, రవికుమార్, నందీశ్వర్ రెడ్డి,వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ ను విజయవంతం చేయండి.



జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)బీసీలకు 42% రిజర్వేషన్ల పై ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టనున్న బీసీ రాష్ట్ర బంద్ కు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష?య్య పిలుపు మేరకు అన్ని పార్టీలు సంపూర? మద్దతు ప్రకటించి బంద్ కు సహకరించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్ తెలిపారు.సబ్బండ వర్గాలు బంద్ లో పాల్గొని చరిత్ర స ృష్టించాలన్నారు.స్వఛ?దంగా విద్య సంస్థలు,వ్యాపార సంస్థలు,ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు బంద్ కు సహకరించి విజయవంతం చేయాలన్నారు.రాష్ట్ర బంద్ తో గల్లి నుంచి దిల్లీ వరకు సెగ పుడుతుంది.బీసీ రిజర్వేషన్ల పెంపుతో అన్ని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు.బీసీలకు జనాభా దామాషా ప్రకారం అధికారంలో వాటా దక్కుతుందన్నారు.

# మందకృష్ణ పిలుపు మేరకు ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట నిరసన ధర్నా




మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు సుప్రీంకోర్టు న్యాయమూర్తి మీద పాశవిక దాడి ఇది దేశ గౌరవానికి భంగం కలిగించడమే కాదు దేశ రాజ్యాంగాన్ని ఇది విరుద్ధం అని దీనిని ఖండిస్తూ గౌరవ శ్రీ పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగా పిలుపు మేరకు తేదీ.. 17.10.2025 ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హాలియా ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన ధర్నా నిర్వహించి హాలియా ఎమ్మార్వో గారికి మెమోరీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదిష్ మాదిగ, మాట్లాడుతూ ఒక దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ మీద రాజ్యాంగం మీద దాడి చేసినట్టు ఇలాంటి దాడి జరగడం బాధాకరమని ఆ యొక్క వ్యక్తిపై దాడి చేయడం నిజంగా ఇది ఒక సిగ్గుచేటు దళితులకు దేశంలో ఎలాంటి విలువ ఉందో దీన్ని బట్టి తెలుస్తుంది దళితులను ఇంకా ఈ రకంగా చూస్తున్నారు అని దీనిబట్టే తెలుస్తుంది అని అంతేకాదు దళితులు ఉన్నతమైన స్థానములో ఉంటే అగ్రకులాల వారు జీర్ణించుకోలేకపోతున్నారని ఇదొక పెద్ద నిదర్శనం అని ఆయన అన్నారు ఇప్పటికైనా దాడి చేసిన నిందితుని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ,కొండలు, వెంకన్న,సైదయ్య, రాజశేఖర్,విజయ్, ప్రసాద్, దండెం రాంబాబు,జానయ్య, తదితరులు పాల్గొన్నారు

# బిసి బంద్ కు సంపూర్ణ మద్దతు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై (నేడు శనివారం) తలపెట్టిన బీసీ బంద్ కు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం, నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని, విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## బీసీల బంద్‌కి అందరూ సహకరించాలి



శంషాబాద్, అక్టోబర్ 15 (మన సాక్షి గొంతుక):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాటం తప్పదని, రాబోయే తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు ప్రభు ముదిరాజ్ పిలుపునిచ్చారు.ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ బీసీల న్యాయమైన హక్కుల కోసం ఈ పోరాటం జరుగుతోంది. చట్టబద్ధమైన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే, మరింత తీవ్రంగా ఉద్యమిస్తాం. ఈ బంద్ కార్యక్రమానికి ప్రతి బీసీ సహకరించాలి. జిల్లావ్యాప్తంగా బీసీ సంఘాలు పెద్దఎత్తున తరలిరావాలి,అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ పిలుపు మేరకు చేపడుతున్న ఈ తెలంగాణ బంద్‌కు టీజేఏసీ, జేఏసీ నాయకులు, కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి.బీసీలకు న్యాయం జరిగే దాకా ఉద్యమం ఆగదు. ఈ బంద్ తెలంగాణ వ్యాప్తంగా పూర్తిగా జరగాలి. విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, రవాణా సేవలు, సినిమా హాళ్లు, పెట్రోల్ పంపులు అన్నీ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలియజేయాలి.అని పిలుపునిచ్చారు.ప్రభు ముదిరాజ్ ప్రజలను ఉద్దేశించి బీసీ హక్కుల కోసం ఒక్కొక్కరూ ముందుకు రావాలి. మన భవిష్యత్తు కోసం ఐక్యంగా పోరాడుదాం. 42 శాతం రిజర్వేషన్ సాధించే దాకా విశ్రాంతి ఉండదు," అని స్పష్టంగా తెలిపారు.

### బీసీ రాష్ట్ర బంద్‌కి వికలాంగుల హక్కుల

## పరిరక్షణ సమితి మద్దతు



చివ్వెంల, అక్టోబర్ 17 (మన గొంతుక)బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జీవో నంబర్ 9 అమలు నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన అక్టోబర్ 18 రాష్ట్ర బంద్ పిలుపుకి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది.రాష్ట్ర సమితి అధ్యక్షుడు గిద్దె రాజేష్ శుక్రవారం చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో మాట్లాడుతూ బీసీ వర్గాలకు సామాజిక, రాజకీయ న్యాయం జరగాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగ నిర్మాతలు 1952లో రిజర్వేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాలకు ఉపశమనం కల్పించారు. అయితే ఇప్పటికీ సామాజిక, ఆర్థిక అసమానతలు పూర్తిగా తొలగిపోలేదు, అన్నారు.ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో మరింత వెనుకబడిన వర్గాలకు సరైన ప్రతినిధ్యం రావాలంటే జనాభా ప్రాతిపదికన వర్గీకరణ జరగాలి. రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా రావడం అవసరం. ఈ దిశగా బీసీ సంఘాలు చేస్తున్న 42 శాతం రిజర్వేషన్ ఉద్యమానికి మా సంఘం పూర్తిస్థాయి మద్దతు ఇస్తోంది. అని గిద్దె రాజేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, మామిడి శివ, శివరాత్రి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.సామాజిక న్యాయం సాధించడమే మా ధ్యేయం %-% బీసీ ఉద్యమం విజయవంతం కావాలి" అని గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు.

### బీసీల 42% రిజర్వేషన్ కొరకు రాష్ట్ర వ్యాప్త బందులో అందరూ పాల్గొని విజయవంతం చెయ్యండి



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం

నిడమానూరు మండలం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం.బీసీ ల 42% రిజర్వేషన్ కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు బీసీల 42% రిజర్వేషన్ కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా.శనివారం అనగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా మరియు అదేవిధంగా నిడమానూరు మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లోకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని బీసీ ల 42% రిజర్వేషన్ల కోసం నిర్వహించే బంద్ కు మద్దతు తెలుపుతూ,బీసీల 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా ముందుకు సాగాలని కోరుచున్నాము.కావున ఈ బంద్ లో నిడమానూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పార్టీ ,కార్యకర్తలు,నాయకులు బీసీ సంఘాల నాయకులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బంద్ ను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము అంకతి సత్యం(వ్యవసాయ మార్కెట్ చైర్మన్)నిడమానూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



## స్వయంకృషే యువతకు శ్రీరామరక్ష

### కడ్తాల్‌లో యువతకు ప్రేరణగా మారిన స్వయంకృషి

మన సాక్షి.కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ ం "యువత స్వయంకృషితో ఎదిగితేనే దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. కృషి, క్రమశిక్షణే విజయానికి మార్గం" అని తెలిపారు.శుక్రవారం కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన విస్లావత్ సురేష్ స్థాపించిన నూతన టెంట్ హౌస్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సురేష్ దంపతులను శాలువా కప్పి సన్మానించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, నాయకులు పాండు నాయక్, శీను నాయక్, భీమన్ నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, మదన్ లాల్, అర్జున్, సేవ్య, సక్రు, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి పై అక్రమ కేసు ఎత్తివేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి నల్గొండ జిల్లామిర్యాలగూడ సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులను నిరసిస్తూ, శుక్రవారం మిర్యాలగూడ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలోమిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని,పత్రిక స్వేచ్ఛను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ జర్నలిస్ట్ లు నినాదాలు చేశారు.అనంతరం పలువురు జర్నలిస్ట్ లు మాట్లాడుతూ, రాజ్యాంగంలో నాలుగో స్తంభం గా పేర్కొంటూనే ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తుందని, సాక్షి కార్యాలయనికి పోలీసులు నోటీసుల పేరిట ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం తక్షణమే ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, పత్రిక స్వేచ్ఛను కాపాడాలి డిమాండ్ చేశారు. అదే విధంగా ఎపిలో సాక్షి టివి ప్రసరాలను కూడా అడ్డుకుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు వాడపల్లి రమేష్, ఎండి అస్లాం, అయ్యుబ్. రంగా శ్రీనివాస్, ఖాజా నాజీముద్దీన్, నామిరెడ్డి నరేందర్ రెడ్డి సునీల్, జంగా లక్ష్మణ్, కాతోజు నాగాచారి, రాచకొండ రమేష్, బాలాజీ రావు, కరుణాకర్, అశోక్, వేణుగోపాల్ రెడ్డి, వెంకన్న రామకృష్ణ, పుప్పాల యాదగిరి, శేఖర్, వెంకటేశ్వర్లు, మంద.లక్ష్మణ్, హరీష్, తోఫిక్, రఫీ, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు లో గల గాయత్రి హాస్పిటల్స్ వారి డా. శ్రీనివాస్ రెడ్డి, డా. అపర్ణ ల ఆధ్వర్యంలో శుక్రవారం సింగాపురం వార్డులో ఉచిత వైద్య శిబిరం జరిగింది. కాలనీవాసులకు ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు చేశారు. అనంతరం వారికి రిపోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అశోక్ ఉన్నారు.

### బీసీ హక్కుల బంద్‌కు బీఆర్ఎస్

## పార్టీ సంపూర్ణ మద్దతు



తిరుమలాయపాలెం, అక్టోబర్ 18 //మన సాక్షి గొంతుక న్యూస్//లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలతో ఘోర మోసం చేస్తోందని ఎన్నికల ముందు బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు కోర్టుల పేరుతో బాధ్యత తప్పించుకుంటోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తోందని, బీసీ హక్కులను చంపే విధంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ వంటి విషయాల్లో ప్రజా డబ్బును వృథా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా అదే విధంగా కాలయాపన చేస్తోందని అన్నారు. బీసీ సంఘాలు పిలుపునిచ్చిన అక్టోబర్ 18 రాష్ట్రవ్యాప్త బీసీ హక్కుల సాధన బంద్‌కు పాలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఉపేందర్ రెడ్డి తెలిపారు. బంద్ విజయవంతం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి బీసీలకు మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ న్యాయమైనదని దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిలిపివేస్తోందని ఆయన అన్నారు. ఈ బంద్ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండించారు. బీసీల హక్కుల కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని బీసీలకు మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కందాల ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు.



## పత్తి.వరి.మొక్కజొన్న కు కనీస మద్దతు ధర ప్రకటించాలి

గంగారం అక్టోబర్ 17( మన సాక్షి గొంతుక ) గంగారం మండల కేంద్రంలో ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది కనీస మద్దతు ధర వరి. పత్తి మొక్కజొన్న పంటలకు కనీస మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటలను ప్రభుత్వ సంస్థలచే కొనుగోలు చేయాలని ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని యాసంగి వరి పంటకు బోనస్ చెల్లించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా పత్తి మొక్కజొన్న వరి తదితర పంటలను ప్రభుత్వ రంగ సంస్థలచే పంట కొనుగోలు చేయాలని లేనియెడల ప్రైవేట్ దళారీలు ఇష్టానుసారముగా రేట్లు నిర్ణయించి కొనుగోలు చేయడంతో రైతులు పెద్ద ఎత్తున మోసానికి గురవుతున్నారు. ముఖ్యంగా ప్రతి సీసీఐచే కొనుగోలు చేయించి క్వింటాలుకు 10000 మొక్కజొన్నలు మార్క్ పెడ్ ద్వారా కొనుగోలు చేయించి క్వింటాలుకు 3000 రూపాయలు వరికి 4000 చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వివిధ వ్యవసాయ మార్కెట్లలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా తూకాలలో మోసాలతో రైతాంగం నష్టపోతుందని మార్కెట్ అధికారులపై తనిఖీ నిర్వహించాలని కోరారు. గత సంవత్సరం వరి పండించిన రైతులకు ప్రభుత్వం ఇస్తానన్న క్వింటాలుకు 500 బోనస్ నేటికీ చెల్లించలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 35 వేల నష్టపరిహారం చెల్లించాలని లేదంటే రైతాంగం మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ మండల నాయకులు కురసం రంగన్న ఈక బిక్షం జోగ రామయ్య పూనేమ్ రవికుమార్. మూతి రమేష్ పులుసు

## తెలంగాణ లో జరిగే బీసీ బంధుని జయప్రదం చేయండి.




తిరుమలాయపాలెం అక్టోబర్ 18 //మన సాక్షి గొంతుక న్యూస్//తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లుని గవర్నర్. రాష్ట్రపతి లచే ఆమోదించని వైఖరులను నిరసిస్తూ జీవో నెంబర్ 9 ఆర్డినెన్స్ పై రాష్ట్ర హైకోర్టు విధించడానికి వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సంఘాల ఐక్యత అక్టోబర్ 18న రాష్ట్ర బంద్ ని జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) కాకరవాయి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బీసీ ల బంధు పిలుపుకు సంఘీభావంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ గారి విగ్రహం సెంటర్ వద్ద సంఘీభావం తెలియటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాసు లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి , బిసి, ముస్లిం మైనార్టీ వర్గాలు అందులోని మరింత వెనకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలని జనాభా ప్రతిపాదికగా వర్గీకరణ జరిగి అన్ని ఉపాధి, ఉద్యోగాలు, విద్య ,రాజకీయ పదవుల రంగాలలో తగిన భాగస్వామ్యం అందుకోవాలని అన్నారు. 42% రాజకీయ రిజర్వేషన్ల కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను మాస్ లైన్ ప్రజాపంథ క్రియాశీలకంగా మద్దతు తెలియజేస్తుంది అని ఈరోజు జరిగే తెలంగాణ బీసీ రాష్ట్ర బందును జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కాకరవాయి గ్రామ కార్యదర్శి కొత్తపల్లి శివయ్య. ఊడుగుల మధు. నల్లగట్టు కార్తీక్. బీసీ సంఘాల నాయకులు కొలిశెట్టి బిక్షం. దోనెపల్లి వెంకన్న. సురిగి ఎల్లయ్య. మధు. భూక్య మధు. బరావత్ బద్రు. హలవత్ సోమల. గుండ గాని రాజయ్య. కొత్తపల్లి రవి. సురిగి రాజయ్య. సలిగంటి వెంకన్న. ఎలక మల్సూరు. కొత్తపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# బుగ్గరామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**-ఆరుట్ల బుగ్గజాతర సమీక్ష సమావేశం**

**-మంచాల మండలంలో 1.75 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా, మంచాల మండలంలో ఆరుట్ల గ్రామ పరిధిలోని బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మంచాల మండలంలోని ఎల్లమ్మతండా, బోడకొండ, ఆంబోత్ తండా, గ్రామాల్లో ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర ఆలయం వద్ద పర్యటించిన ఆయన 1.75 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బుగ్గజాతర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లక్షలాదిగా భక్తులు పాల్గొనే బుగ్గజాతర ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని, అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, ఆర్డీవో అనంత రెడ్డి, ఏసీపీ. కేపీవీ.రాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గుండెమోని జయమ్మమల్లేష్, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, వింజమూరి ప్రేమాకర్ రెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, ఎడమ నరేందర్ రెడ్డి, జెనిగ వెంకటేష్, గోరెవీరేష్, సుంకరి పండరీనాథ్, అనంగల్ల యాదయ్య, మిద్దె శ్రీనివాస్ గౌడ్, మేగవత్ మోహన్ నాయక్, సపవత్ శ్రీధర్ నాయక్, మంగ శ్రీనివాస్ నాయక్, కొర్ర శ్రీనివాస్ నాయక్, కావలి శ్రీనివాస్, రాందాస్ నాయక్, పల్లాటిజయానందం, కావలి బుగ్గరాములు,గుడిమల్ల.చంద్రయ్య, మాసయ్య గౌడ్, మార సురేష్, రాజు నాయక్, ఎర్పులరాజు, మాధగోని. జంగయ్య గౌడ్, లక్ష్మానాయక్, దాసు గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ, బుగ్గ రామలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యులు వెదిరే రమణారెడ్డి, ఎన్నిదుల సురేష్, దాసరమోని రమేష్, మానిపాటి వెంకటేష్, పంబాల. బుగ్గరాములు, రావులభాషయ్య, చెరుకు నర్సింహా, బుట్టికృష్ణ, కావలి రమేష్, భరత్ రెడ్డి, కిషన్ నాయక్, కొంకని విజయ్, రాజేష్ యాదవ్, మంతని శివ యాదవ్, వస్పరికుమార్, లచ్చగారి జంగారెడ్డి, ఆర్ల శ్రీకాంత్, వరికుప్పల సుధాకర్, పాండాల శ్రీనివాస్, ఎండి అశ్రఫ్, అనిల్ రాజు, బత్తుల రాజు, దాసరమోని అశోక్, స్వామి నాయక్, జనార్దన్ నాయక్, రావుల ఆనంద్, మంచాల ఎంపీడీఓ బాలశంకర్, ఎమ్మార్వో ప్రసాదరావు, దేవాదాయ శాఖ అధికారులు ప్రణీత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్వోకు**

# వినతి పత్రంఅందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం యాచారం మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, యాచారం ఎమ్మార్వో అయ్యప్పకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, ఉపాధ్యక్షుడు కొమ్ము రాములు, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకుడు బోడ కృష్ణ , ఎమ్మెస్ఎఫ్ నియోజవర్గ ఇన్చార్జ్ కందికంటి జగన్, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్, ఎమ్మార్పిఎస్ అధికార ప్రతినిధి మాస్కు యాదగిరి, ఎమ్మార్పిఎస్ ప్రధాన కార్యదర్శి కందుకూరు కొండల్ ,విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్, ఎమ్మార్పిఎస్ నదివంపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు మూలి వెంకటేష్, మాస్కు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 11వ రోజు పాల్గొన్న బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 17 చేగుంట మండలం వడియారం గ్రామ శివారులో ఉన్న అపోలో ట్యూబ్స్ కంపెనీ కార్మికుల సమ్మె 11వ రోజుకు చేరింది ఈ సందర్భంగా భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ హాజరైనారు.వారు మాట్లాడుతూ ఈ అపోలో ట్యూబ్స్ కంపెనీ కార్మికులను యాజమాన్యం కార్మికుల ఐక్యతను విడదీయడానికి కార్మికులను వారి ఇష్టాను సారంగా భయపెట్టి కార్మికుల కుటుంబాలను విచ్చి న%శీ% చేయడానికి ఈ కార్మికులను బయటికి రాష్ట్రాలకు పంపడానికి కుట్రలు చేస్తున్నారు. ఇంత పెద్ద ఉద్యమం చేస్తున్న జిల్లా అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. బి ఎం ఎస్ యూనియన్ తో వందలాది కంపెనీలో కార్మికులు పనిచేస్తున్నారు . కార్మికలు అందరు కూడా నిశ్శబ్దంగా కూర్చొని సమ్మె చేస్తున్నారు. ఈ జిల్లాలో దాదాపు 200 కంపెనీలలో భారతీయ మద్దూర్ సంగ్ పనిచేస్తుంది ఒక్క పిలుపు ఇస్తే వారు అందరూ వీరికి మద్దతుగా వస్తారు కానీ బిఎంఎస్ యాజమాన్యానికి వ్యతిరేకంగా పనిచేయదు కానీ కార్మికులసమస్యల పైన యాజమాన్యాన్ని అడుగుతుంది యాజమాన్యం స్పందించి బదిలీ చేసిన ఆ ముగ్గురిని తిరిగి తిసు కోవాలి అని అన్నారు. జిల్లా కలెక్టర్ లేబర్ అధికారులు వెంటనే యాజమాన్యం పైన చర్యలు తీసుకొని కార్మికులను రక్షించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలోతెలంగాణ బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కళాల్ శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా బిఎంఎస్ జనరల్ సెక్రెటరీ సిద్దం రాజిరెడ్డి, తెలంగాణ స్టేట్ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికొండ ల్ రెడ్డి, అపోలో ట్యూబ్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కుల్ల నర్సింలు, కోశాధికారి కు%శీ%ట రాజ్ కుమార్, శ్రీనివాస్,కుమార్, సురేష్,నవీన్ యాదవ్,పెద్ద కృష్ణ,సునీల్ పాస్వాన్, ఐ ఎం ఎల్ డిపో మెదక్ బి ఎం ఎస్ కార్మికులు,అపోలో ట్యూబ్స్ కార్మికులు పాల్గొనడం జరిగినది.



## ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ నవగ్రహ, ద్వజ స్తంభ యంత్ర ప్రతిష్ఠ, కలశ స్థాపన, శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవమూర్తి, కలశ స్థాపన, ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ద్వజ స్తంభ నిర్మాణ కార్యక్రమానికి విరాళంగా రూపాయలు అందజేసి తదుపరి దొంగ మల్లన్న ఆలయంలో మొక్కలు చెల్లించుకున్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ రెవెల్ల సత్యనారాయణ గౌడ్ కసారపు అరవింద్ గౌడ్ కొలగాని మల్లయ్యా సట్ట ఎల్లయ్యా లక్ష్మణ్ తుల్ల అజయ్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి



తిరుమలాయపాలెం అక్టోబర్ 18 //మన సాక్షి గొంతుక న్యూస్// తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కొరకు జన గణన నిర్వహించి బీసీల అభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక.ఆర్థిక.విద్య. ఉపాధి. రాజకీయం బీసీలు చైతన్యవంతం కావాలని అన్ని రంగాల్లో రాణించాలని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింది. కానీ కేంద్ర లో %దీజీ%ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుపడుతుంది కావున బీసీ సోదర సోదరీమణులారా అక్టోబర్ 18న జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిల్లు 42% రిజర్వేషన్ కేంద్రంలో ఆమోదం పొందాలని బంద్ కు పిలుపునివ్వడం జరిగింది కావున నా ప్రాణ సమానులైన తెలంగాణ లోని బీసీ సోదర సోదరీమణులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు

**బీసీల రిజర్వేషన్ల సాధన కోసం నిర్వహించే**

# బంద్ కు సహకరించండి



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 17 బీసీల రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపుమేరకు రేపు చేగుంట మండల బీసీ సంఘాలు మరియు అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకుల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్ నిర్వహిస్తున్నాం కావున ఈ బంద్ కు చేగుంట లోని అన్ని వాణిజ్య వ్యాపార వర్గాలు వివిధ దుకాణ సముదాయాలు ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం

**నేడు తెలంగాణ రాష్ట్ర బీసీ బందుకు బిజెపి**

# పార్టీ పూర్తి మద్దతు

**బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ కూన్సత్ సంతోష్ రామ్**



మన సాక్షి గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తా అని డ్రామా చేసి బీసీలను మోసం చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీలు అందరూ ఏకమై నేడు తెలంగాణ రాష్ట్ర బీసీ బందుకు పిలుపును ఇవ్వడం జరిగింది యొక్క బందుకు బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని క్యాతనపల్లి మున్సిపాలిటీ బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ కూన్సత్ సంతోష్ రామ్ తెలియజేశారు

# 18 న జరగబోయే రాష్ట్ర బి సి బంద్ విజయవంతం చేయాలి.



జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బిసి బందుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రంలోని బిసియేతర కుల సంఘాల అధ్యక్షులు, నాయకుల ను కలిసి బందుకు,రిజర్వేషన్ల సాధనకు మద్దతు తెలిపాలని బిసి నాయకులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రజాసంఘాల జె ఎ సి జిల్లా అధ్యక్షులు బోనగిరి బి సి సంక్షేమ శాఖ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు. పుప్పాల మహిపాల్.మల్లారెడ్డి. మాజీ సర్పంచ్ కచ్చు కొమురయ్య. మాజీ వార్డ్ మెంబర్. దేవరకొండ శ్యామ్ సుందర్.గుండా గంగాధర్ చౌటపెల్లి తిరుపతి. బి సి నాయకుడు. తడూరి సత్య నారాయణ. ఎల్ల రాజు. పెంచల స్వామి. గంగన్న



## బీసీ బంద్‌కు మా సంపూర్ణ మద్దతు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: బీసీ సంఘాల ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీసీలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని, దానికి సంబంధించి తమ సంపూర్ణ మద్దతు కొనసాగిస్తుందన్నారు.

## 18న బంద్ ను విజయవంతం చేయాలి



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 17, (మనసాక్షి గొంతుక):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం 18న జరిగే బంద్ ను విజయవంతం చేయాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసిందని అన్నారు. రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో ఈ రిజర్వేషన్లు చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలని డిమాండ్ తో 18న రాష్ట్ర బంద్ కి పిలుపునిచ్చినట్లు తెలిపారు. న్యాయబద్ధమైన ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, కులసంఘాలు మద్దతు ఇస్తూ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.



## కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య 27వ వర్ధంతి సభలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు వున్నం బ్రహ్మయ్య

నేలకొండపల్లి, అక్టోబర్ 18 మన //సాక్షి గొంతుక న్యూస్//నేలకొండపల్లి, మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు కర్నాటి భానుప్రసాద్ తండ్రి, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే, సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య 27వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వున్నం బ్రహ్మయ్య పాల్గొని కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వున్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ కర్నాటి కృష్ణయ్య ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు, ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేలకొండపల్లి, పైనంపల్లి సహకార సంఘం చైర్మన్ కోటి సైదారెడ్డి, నాగుబండి శ్రీనివాసరావు, సిపిఐ సీనియర్ నాయకులు భాగం హేమంత్ రావు, మారిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం.డి. వాజిద్, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కే. హుస్సేన్, జిల్లా ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, సిపిఐ సీనియర్ నాయకులు అయోధ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టు లతో ఉద్యమాలను అపలేరు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: బిజెపి ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేతివృత్తిదారుల సన్వమయ కమిటీ పిలుపులో భాగంగా చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ ను ఇబ్రహీంపట్నం పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుంది. కేంద్రం వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లును ఆమోదించాలని, పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ, సిపిఎం పార్టీ ఈ నెల 17న చలో గవర్నర్ కార్యక్రమం చేపట్టింది. దీనిలో వృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వెళ్లుతున్న సందర్భంగా వృత్తి సంఘాలను అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నది. ఆ పార్టీ నాయకులు, ఎంఎల్‌ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా, బీసీలకు రిజర్వేషన్లు అమలుకాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నటున్నది. దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదాపడ్డాయి. ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లీగల్‌గా సుప్రీంకోర్టులో పోరాడుతూనే, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్య పరిష్కారమవుతుందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రంలో ఉన్న అన్ని వృత్తి సంఘాలను కలుపుకోని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో ప్రజాసంఘాల నాయకులు సిహెచ్ జంగయ్య,మత్సకారులు, మత్స్య కార్మికారుల సంఘం నాయకులు నీరుడు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్...

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న..





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డిఅన్నారు. శుక్రవారం రోజున బచ్చన్నపేట మండలంలోని ఆలింపూర్, కట్కూర్,బండ నాగారం, కేసిరెడ్డిపల్లి గ్రామాలలో ఐకేపీ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు,మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాలలోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని అన్నారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2389, రెండవ గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే సన్నవడ్లకు బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల్లో జమ కానున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని,వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరపాలని రైతులను ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బాలస్వామి, ఏపీఎం రవి, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ బండ కింది హరిబాబు, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాజీ ఎంపిటిసిఎండి మసూద్,జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, నిడిగొండ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజు , ఇజ్జగిరి రాములు, ఇప్ప శ్రీధర్ రెడ్డి ,చెరుకూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంరాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు జరగబోతున్న బంద్‌కు పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.. 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడం మన అందరి హక్కు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. బీసీ సమాజం హక్కుల కోసం, సామాజిక న్యాయం సాధన కోసం చేస్తున్న ఈ బంద్ చారిత్రాత్మక పోరాటమని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకట్ట వేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయగలరు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ బిసి బందును విజయవంతం చేయాలని ఓబిసి జిల్లా వైస్ చైర్మన్ చెరుకురి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కొరకు జన గణన నిర్వహించి బీసీల అభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయం బీసీలు చైతన్యవంతం కావాలని అన్ని రంగాల్లో రాణించాలని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కామారెడ్డి సభ తీర్మానం డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింది కానీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుపడుతుంది కావున బీసీ సోదర సోదరీమణులారా అనగా 18 10 2025 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిల్లు 42% రిజర్వేషన్ కేంద్రంలో ఆమోదం పొందాలని బందుకు పిలుపునివ్వడం జరిగింది కావున నా ప్రాణ సమానులైన తెలంగాణలోని సోదర సోదరీమణులు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు అని కోరారు.